రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలో.. రూపాయల్లో) ఇలా ఉన్నాయి... టమాటా రూ.19, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జీమిర్చి 35, క్యాప్సికమ్ 45, పచ్చకాకర 32, పందిరి బీర 35, క్యాబేజీ 18, క్యారెట్ 35, దొండ 28, గుండుబీన్స్ 85, గింజ చిక్కుడు 55, గోకరకాయ 28, కీర 18, దోసకాయ 28, బీట్‌రూట్ 19, ఉల్లిగడ్డ 19, ఆలుగడ్డ 28, చామగడ్డ 35, మొరంగడ్డ 25, కందగడ్డ 70, సొరకాయ 11, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 3–4, ముల్లంగి 4–5. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

16 నుంచి డిగ్రీ వన్‌టైం చాన్స్ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో ఈ నెల 16 నుంచి డిగ్రీ వన్‌టైం చాన్స్ పరీక్షలు ప్రారంభంకానున్నట్లు కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, ఇతర డిగ్రీ కోర్సులు చదివి ఫెయిలైన పూర్వ విద్యార్థులకు పరీక్ష రాసుకునేందుకు ఒక్క అవకాశం ఇచ్చిన విషయం విదితమే. వన్‌టైం చాన్స్ పరీక్షకు 15 వేల మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. వచ్చే వారం నుంచి హాల్‌టికెట్లు జారీ చేయనున్నట్లు కంట్రోలర్ చెప్పారు.

దానం గెలుపు ఖాయం: ఆదం



సమావేశంలో మాట్లాడుతున్న ఆదం సంతోష్‌కుమార్

లాలాపేట: ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సికింద్రాబాద్ అసెంబ్లీ ఇంచార్జి ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం నఫీజ్ గార్డెన్‌లో జరిగిన సికింద్రాబాద్ అసెంబ్లీ బూత్ లెవల్ ఇన్‌చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజలను ప్రోత్సహించడంతోపాటు అధికంగా ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జీడీ అమర్‌నాథ్‌గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మాజీ, నేతలు పర్వేజ్, సందీప్, అనిల్‌కుమార్, అభిషేక్, రవి, లాజరస్, వేముల శ్రీనివాస్, లింగయ్య, జలందర్‌రెడ్డి, సృజన్, కిషోర్, జయరాజు, వహీదుద్దీన్ తదితరులున్నారు.

సాయన్న కృషితో పేదలకు సొంతిళ్లు


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న టీఎస్ శ్రీనివాస్

రసూల్‌పురా: రసూల్‌పురా వార్డు పరిధిలో దివంగత ఎమ్మెల్యే సాయన్న వాంబే హౌసింగ్ పథకం, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకం ద్వారా పేదలకు స్వంత ఇళ్లను అందజేశారని బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రసూల్‌పురా చిత్తారమ్మ ఆలయం వద్ద బీఆర్‌ఎస్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బస్తీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, కుమార్, నర్సింహ్మ, శ్యాంరెడ్డి, జిలాని, ఇతర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి రోడ్‌షో

బౌద్ధనగర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వారాసిగూడ చౌరస్తా నుంచి నామాలగుండు, సీతాఫల్‌మండి మీదుగా బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్‌షోలో వేలాది మంది సికింద్రాబాద్ ప్రజలు పాల్గొన్నారు. బతుకమ్మలతో మహిళలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లు ఎంతో ఆకర్షణంగా నిలిచాయి. ఈ రోడ్‌షోలో మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, సినీనటుడు సాయికుమార్, మేకల సారంగపాణి, బండ కార్తీకరెడ్డి, రవిప్రసాద్‌గౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్,స్వరూపగౌడ్ తదితరలు పాల్గొన్నారు.

బీజేపీ ఎన్నికల ప్రచారం

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా అంగముత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ కిషన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు బీజేపీ మహిళానేతలు శ్రీలత, అనిత, సునీత, శిరీష, జ్యోతి, కనకమ, మీనా, సంగీత, ఉపేంద్ర, రజిత తదితరులు కలిసి బోలక్‌పూర్, ఐడీహెచ్ కాలనీ, న్యూబోయిగూడ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ గెలిస్తే మరిన్ని పథకాలు


ఎన్నికల ప్రచారంలో కోట నీలిమను సన్మానించిన విశాల్‌సూదం..

సనత్‌నగర్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాల అమలవుతాయని ఆ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా సనత్‌నగర్ నియోజకవర్గంలోని బేగంపేటలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి దానం నాగేందర్‌ను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నేత విశాల్ సూదం నివాసానికి ఆమె వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా విశాల్ కుటుంబసభ్యులు ఆమెను సత్కరించారు.

వంశతిలక్‌కు మద్దతుగా మాదిగల ప్రచారం


వంశతిలక్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రసూల్‌పురా: మాదిగలందరు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి వంశ తిలక్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జి శ్రీ కిషన్ మాదిగ అన్నారు. శుక్రవారం మడ్‌ఫోర్ట్‌లో వంశతిలక్‌కు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు గడపగడపకు వెళ్లిఇ బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, రొట్టెల సునీల్ మాదిగ, మహిళ నాయకులు పాల్గొన్నారు.

సీఎం ప్రకటన హాస్యాస్పదం: తలసాని


అమీర్‌పేట డివిజన్ ఎన్నికల ప్రచారంలో పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: ఆరు గ్యారెంటీల్లో ఐదు హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతలు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా సుప్రభాత్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. అనంతరం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బీజేఆర్ నగర్, రేణుకానగర్, బల్కంపేట తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్, పద్మారావుగౌడ్‌లు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల పక్షాన నిలిచే బీఆర్‌ఎస్ పార్టీకే తమ మద్దతు అని, కారు గుర్తుకే ఓటేసి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామంటూ ప్రచారంలో జనం హామీ ఇస్తున్నారన్నారు. ప్రజలకు ఏం చేశామో చెప్పి ప్రజను ఓట్లు అడిగే ధైర్యం తమకు ఉందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులకు ఉందా? అని ప్రశ్నించారు. ప్రచార కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నాయకులు హన్మంతరావు, కొలను బాల్‌రెడ్డి, అశోక్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నర్సింహ్మ, గులాబ్‌సింగ్, సుమిత్‌సింగ్, బలరాం, ఉత్తమ్ కుమార్, హరిసింగ్, పీయూష్‌గుప్తా, వనం శ్రీనివాస్, లలితాచౌహాన్, బాసాలక్ష్మీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి


ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమంలో నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

సనత్‌నగర్: ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటామనే విషయాన్ని ఎన్నడూ మరవవద్దని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. హీరో మోటార్‌కాప్ ప్రతినిధులు శ్రవణ్, వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో బేగంపేటలోని సత్యం వెంచర్ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఉద్యోగులకు శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన శంకర్‌రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలను నడపాలన్నారు. వాహనాలకు ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు విధిగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ రావు శ్రీనివాస్ వడ్లమూడి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే: కార్తీకరెడ్డి


మాట్లాడుతున్న బండ కార్తీకరెడ్డి

అడ్డగుట్ట: ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన పాలనకు ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి అన్నారు. అడ్డగుట్ట డివిజన్‌లో నిర్వహించిన బీజేపీ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక సీట్లు బిజేపీ కై వసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఇదే విధంగా కొనసాగాలంటే ఎన్నికల్లో కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు వెంకటేష్, శ్రీధర్‌రెడ్డి, మహేష్, కళావతి, హంసరాజ్, కన్నాభిరాం , సాయి, శ్రీధర్, బూత్ ప్రెసిడెంట్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు బుద్ధిచెప్పాలి


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మేకల సారంగపాణి

చిలకలగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించి బుద్ధిచెప్పాలని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. సీతాఫల్‌మండిలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్రమోదీ హ్యాట్రిక్ సాధిస్తారని ధీమావ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు ఖరారైందని, అత్యధిక మెజార్టీ లక్ష్యంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీకే శంకర్, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అంబాల రాజేశ్వరరావు, లావణ్య, ఆనంద్, సురేష్, వెంకటేష్, కుమారస్వామి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగణేశ్ పూటకో పార్టీ మారస్తారు: వంశతిలక్


సమావేశంలో మాట్లాడుతున్న వంశతిలక్

రాంగోపాల్‌పేట్: కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ పూటకో పార్టీ మారుస్తూ ఏ ఎండకు ఆ గొడుగు పట్టే ఊసరవెల్లి అని, అలాంటి వ్యక్తిని నమ్మి మోసపోవద్దని బీజేపీ అభ్యర్థి వంశతిలక్ అన్నారు. మోండా మార్కెట్ డివిజన్‌లోని కుమ్మరిగూడలో గురువారంరాత్రి బీజేపీ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. హనుమాన్ గుడిలో ఒట్టువేసి పార్టీ మారనని చెప్పి, మూడు నెలల తిరగకముందే బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని , అలాంటి మోసగాళ్లు మనకు వద్దని అన్నారు. గతంలో రేవంత్‌రెడ్డి ఎంపీగా ఉండి కనీసం కంటోన్మెంట్ ప్రజలకు మంచినీళ్లు కూడా తెప్పించలేకపోయారని ఇన్నాళ్లు ఇతరులకు అవకాశం కల్పించిన ప్రజలు తనకు అవకాశం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు మన్మోహన్‌సింగ్ ఠాకూర్, వీరవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పదవికి ఎసరు వస్తుందనే..

రేవంత్‌రెడ్డి పై ఈటల ధ్వజం

రసూల్‌పురా: సీఎం పదవికి ఎసరు వస్తుందనే మల్కాజ్‌గిరిలో ఎలా అయినా గెలవాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కంటోన్మెంట్‌లో అమిత్‌షా పర్యటన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈటల మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభ జరగుతుందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజ్‌గిరి, మేడ్చల్, కంటోన్మెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్దఎత్తున పాల్గొనబోతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేకనే రేవంత్‌రెడ్డి రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇతర పార్టీ నాయకులకు వెలకడుతూ లొంగదీసుకుకోవాలని ప్రయత్నిస్తోందని, అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని చెప్పారు.

భారత్ ఎదగాలంటే మళ్లీ మోదీ ప్రధాని కావాలి


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్

సనత్‌నగర్: అగ్రగామిగా భారత్ ఎదగాలంటే మరోసారి నరేంద్రమోదీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని బీజేపీ మహంకాళి-సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్ అన్నారు. బీజేపీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కన్నూరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కంజర్ల లక్ష్మీనారాయణయాదవ్ పార్కు వద్ద శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయానంద్, మూల రవీందర్, కన్నూరి చంద్రకుమార్, ఆకుల మహేష్ పాల్గొన్నారు.

ముగిసిన వెకేషనల్ బైబిల్ స్టడీ


వీబీఎస్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ దీపక్ జాన్ తదితరులు

రాంగోపాల్‌పేట్: తెలంగాణ క్రిష్టియన్ మైనార్టీ కార్పొరేషన్ క్రైస్తవుల కోసం పనిచేస్తుందని ఆ సంస్థ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. ఎలోహీమ్ హీలింగ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వెకేషనల్ బైబిల్ స్టడీ (వీబీఎస్) ముగింపు కార్యక్రమం శుక్రవారం రెజిమెంటల్ బజార్‌లోని అమృతవాణిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మినిస్ట్రీస్ ఫౌండర్ ఆంటోని పాట్రిక్ మాట్లాడుతూ ప్రైమరీ నుంచి డిగ్రీ విద్యార్థుల వరకు 3 రోజుల బైబిల్ స్టడీతో పాటు ఆట, పాటలు, డ్రాయింగ్, గేమ్స్, పప్పెట్ షో లాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం చైర్మన్ చిన్నారులకు బ్యాగులను పంపిణీ చేశారు.

బీఆర్‌ఎస్ ఏజెంట్‌పై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

అడ్డగుట్ట: ఎన్నికల కోడ్ నిబంధనను ఉల్లఘించినందుకు బీఆర్‌ఎస్ పార్టీ ఎలక్షన్ ఏజెంట్ రాజేందర్‌పై కేసు నమోదు చేసిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రాత్రి తుకారాంగేట్‌లోని రియోపాయింట్ హోటల్ సమీపంలో జరిగిన బీఆర్‌ఎస్ రోడ్‌షోలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన బీఆర్‌ఎస్ పార్టీ ఎలక్షన్ ఏజెంట్ డి.రాజేందర్‌పై కేసు నమోదు చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ప్రభుత్వ ఆస్తులైన విద్యుత్ స్తంభాలకు బీఆర్‌ఎస్ పార్టీ జెండాలను, తోరణాలను కట్టారు. మీటింగ్‌లో ఉపయోగించిన జెండాలు, ఫ్లెక్సీలపై కూడా ప్రచరణకర్తల సమాచారం, ముద్రించిన వివరాలు లేదు. సమయపాలన పాటించకపోవడం కారణంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఇంచార్జ్ ఎస్‌వీబీ పటేల్ ఫిర్యాదు మేరకు తుకారాంగేట్ పోలీసులు కేసు నమోదు చేశారు.

పద్మారావు గెలవాలని మసీదుల్లో ప్రార్థనలు


నల్లగుట్ట మసీదు వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ పార్లమెంటు బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావును గెలిపించాలని ఆ పార్టీ రాంగోపాల్‌పేట్ డివిజన్ నాయకులు మసీదుల వద్ద ముస్లింలను కోరారు. శుక్రవారం నల్లగుట్ట మసీదు వద్ద ప్రార్థనల అనంతరం ఓట్లు అభ్యర్థించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్ర మే పనిచేసిందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, సతీష్, ఆంజనేయులు, కోటి పాల్గొన్నారు.

నేడు హోం ఓటింగ్.. ఏర్పాట్లు పూర్తి

సనత్‌నగర్ సెగ్మెంట్‌లో 11 మంది ఓటర్లు

సనత్‌నగర్: ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు, 40 శాతానికిపైగా వైకల్యం కలిగిన దివ్యాంగుల కోసం ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఆ మేరకు శనివారం హోం ఓటింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 11 మంది హోం ఓటింగ్ అవకాశం పొందారు. మొత్తం 13 మంది దరఖాస్తు చేసుకోగా ఇద్దరి దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అర్హులైన 11 మందిలో 8 మంది సీనియర్ సిటిజన్స్ కాగా, ముగ్గురు దివ్యాంగులు ఉన్నారు. శనివారం ఓటు హక్కు వినియోగించుకోలేని వారి కోసం ఈ నెల 6న మరోసారి అవకాశం కల్పించారు. హోం ఓటింగ్ ప్రక్రియలో భాగంగా ఆరుగురు సభ్యులు కలిగిన బృందం ఓటర్ల వద్దకు వెళ్లి ఓటు వేయించనున్నారు. టీమ్‌లో ప్రిసైడింగ్ అధికారి, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్, వీడియోగ్రాఫర్, రూట్ అధికారి, సెక్టార్ అధికారితో కలిపి మొత్తం ఆరుగురు చొప్పున సభ్యులు ఉంటారు. ఓటు వేయడం కోసం ఓటరు వద్ద అటెస్టేషన్ కోసం ఫారం–13ఏ (గులాబీ రంగు కవర్), బ్యాలెట్ పేపర్‌కు ఫారం–13బీ (నీలం రంగు కవర్)లో వివరాలు పూర్తి చేసి కవర్లపైన బ్యాలెట్ పేపర్ క్రమసంఖ్య రాసి కవర్–సీ (పసుపు రంగు)లో పెట్టి సీల్ చేసి బ్యాలెట్ పెట్టెలో వేయిస్తారు.

బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధికి నోచుకోని కంటోన్మెంట్

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


బొల్లారం ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

రసూల్‌పురా: బీఆర్‌ఎస్ పాలనలో కంటోన్మెంట్ అభివృద్ధికి నోచుకోలేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జై ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో శుక్రవారం భాగంగా బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పొంగులేటి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ గెలిచిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతామని, ఆరువేల డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి పేదలకు అందజేస్తామన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పట్నం మహేందర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, రఘునాథ్ యాదవ్, ఖదీరవన్, మర్రి అమరేందర్ రెడ్డి, నరసింహన్, బాల్‌రాజ్, అరవింద్ పాల్గొన్నారు.

నేడు మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ


సమావేశంలో మాట్లాడిన అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

బన్సీలాల్‌పేట్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు టికెట్లు కేటాయించకుండా చేసిన మోసానికి నిరసనగా శనివారం(నేడు) ఇందిరాపార్కు వద్ద జరిగే మాదిగల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. బన్సీలాల్‌పేట్ డి క్లాస్ అంబేడ్కర్ సంఘంలో శుక్రవారం టీవీ నరసింహ మాదిగ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఇ.నర్సయ్య, డప్పు మల్లికార్జున్, నవీన్, స్థానిక నాయకులు కుమార్ బాబు, సుచ్చింద్ర, ఆదిత్య, ప్రవీణ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చేరికలపై దృష్టి: రావుల


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్ రెడ్డి

కంటోన్మెంట్: ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ తమ నేతల చేరికలపైనే దృష్టి సారిస్తోందని బీఆర్‌ఎస్ కంటోన్మెంట్ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదితతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ గెలిచే సత్తా లేకే తమ నేతల చేరికపై దృష్టి పెడుతోందన్నారు. బీఆర్‌ఎస్ నేతలను ప్రలోభాలు, బెదరింపులకు గురి చేస్తూ కాంగ్రెస్‌లో చేర్చుకోవడం సిగ్గు చేటన్నారు. శనివారం కంటోన్మెంట్‌లో కేటీఆర్ రోడ్‌షో ఉంటుందని తెలిపారు. ఈ రోడ్ షో ద్వారా తమ సత్తా చాటుతామని తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల లీగల్ అబ్జర్వర్‌గా శ్రీనివాసులుగౌడ్



లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, హైకోర్టు న్యాయవాది ఎస్ఎల్ శ్రీనివాసులుగౌడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్, ఆర్‌టీఐ డిపార్టుమెంట్ ఈ నెల 2న తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు ఆ పార్టీకి చెందిన అడ్వకేట్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో సికింద్రాబాద్ లోక్‌సభ పరిశీలకులుగా శ్రీనివాసులు గౌడ్ ఉన్నారు.




సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ తరఫున శుక్రవారం సీతాఫల్ మండి, బైబిల్ హౌస్ ప్రాంతాలలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలు నిర్వహించారు. రోడ్ షోలకు భారీగా పార్టీ శ్రేణులు, జనం తరలివచ్చి నీరాజనం పలికారు.